

**యం. రామకోటి**



ద్బుమంది.

తుళ్ళిపడి తిరిగి చూసే ‌ సీతారావుడు.

పలుగు రాళ్ళమీద వి ‌ గబడి, తుప్పున తుళ్ళిపోయి, పగుళ్ళలో ‌ ారలి పకపక లాడింది పడుచు కెరటం.

"అబ్బ! ఏం నవ్వు ‌ బాబూ....ఆ నవు...ఆ నవ్వూ...." ‌ వరిస్తున్నాడు.

పొద్దు కూకుతోంది. ‌ దకి విసిరేసిన పండు నారింజి డొప్పలా ‌ ంది ఆకాశం. బంగదేరిన పైటలా ని ‌ నేలా ఆవరిం చేస్తోంది నీరెండ.

"ఫైవ్ షార్ప్! ‌ సరి ‌ అయిదూ...., అయిదంటే అయిదే ‌ ని మరీ మరీ చెప్పిందే....

ఆ మాత్రం టైమ్ ‌ న్సు లేదా" విసుగ్గా వాచీ చూసుకు ‌ మా ‌ మొదుదు చూస్తున్నాడు.

మదించి ముంగాళ్ళె ‌ ‌ ఓక ఐదే యేనుగుల గుంపులా వు ‌ కు తున్నాయి కెరటాలు. వలపుల తల ‌ గుమ్మరించి మరీ దొర్లు కొస్తున్నాయి.

"ఆ నవ్వు....ఆ ‌ ‌" సోడా పొంగులా బుస్సుమనే ‌ ‌ ‌ చూసి పలవరిస్తున్నాడు పవాస్త ‌ ‌ స్తున్నాడు.

జేబుట్టు తివాసీలా ‌ ‌ ‌ పరుసు ‌ ‌ ‌ ‌ ‌ తోంది.

సాహిత్యంలో ‌ ‌ ‌ ‌ కున్నాడు సీతారావుడు. ‌ ‌ ‌ కగంటి చూపులో ‌ ‌ ‌ ‌ నే గొప్ప ప్రొఫెసర్లై పోయే ‌ ‌ కార్డులా ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ రావో తున్నాడు ప్రొఫెసర్ ‌ ‌ ఆదే సీతా రామారావ్.

ఫ్లేట్ కోసం వెళ్ళ ‌ ‌ ‌ వుండి పోయింది ‌ ‌ ‌ ‌ ‌ ‌ పోయింది ‌ ‌ నట్టం ‌ ‌ కాలు మోప లేక కాలుగాలిన పిల్లిలా ‌ ‌ ంతా తిరుగు తున్నాడు.

ఆట అయిపోతోందని ‌ సు. అయినా మేటనీ చూద్దామని ‌ ‌ ‌ కొరబడి చీకట్లో తడుముకుంటూ ‌ ‌ ‌ నామకున్న బాల్కనీలో కూలబడ్డాడు.

‌ త్తగా మెడమీద గలగల ‌ మంది. ఎగ ‌ ‌ అని పైకి చూసేడు. ఎగిరి ముడు ‌ ‌ పోయింది చెయ్యి. చిక్కవచ్చి ‌ ‌ ‌ లుతో మొహం ‌ ‌ ద్దుకున్నాడు. కు ‌ ‌ సద్దుకుని తెరవేపు ‌ రిగేడు.

‌ శ్రాంతి."

‌ ట్లు వెలిగేయి.

‌ మీదేదో కితకితలు పెట్టినట్టయింది. తల ‌ తుముకుని యేవిటా అని చూసేడు.

‌ ....అయామ్ సారీ. ఎక్స్ట్రీమ్లీ సారీ" వే ‌ ‌ తున్న హేన్డ్‌బేగు స్ట్రాప్ పైకి లాగు ‌ ‌ నాజూగ్గా నవ్వుతూ చూసింది.

‌ కీకాట్ పేంటూ, ‌ టెరిలీను స్లేకూ, ఖద్దై ‌ ‌ కళ్ళజోడూ, సీతానే నల్లని బు ‌ ‌, వెలవెల బోతున్న చెంపలూ, పల్ల బడు ‌ న్న జుత్తూ, నిండుగా బొద్దుగా చా ‌ ‌ యగా తనివి మీద నిగనిగ లాడు తు ‌ ‌ ‌.

‌ ‌ చూపు చూసింది. కొనదేరిన కను రెప్పలు పలచ నెమలి పింఛాల్లా జలదరిం చేయి. విసురుగా కళ్ళు తిప్పేసుకుని చిరు నవ్వు విసిరింది.

ఒళ్ళు ఝల్లుమంది. సిగ్గుపడి పోయేడు సీతారావుడు.

గోల్డుస్పాటు కుర్రాడిని పిలవబోయి నట్టు, మెరుపులా ఒక్కమారు తిరిగిచూసి మొహం తిప్పేసుకుందావిడ. ఒడుపుగా దొంగ చూపు చూసేడు సీతారావుడు.

ఫారిన్ నైలెక్సు పైట యెగదోసు కుంటూ పక్కనున్న పడుచు పిల్ల చెవిలో యేదో గుసగుస లాడింది. పగలబడి నవ్వు కున్నారు. హమ్మయ్య అని ఆయాస పడి పోయి గుండె లదుముకుంటూ చిలిపిగా చూసేరు.

"మేనర్ లెస్ క్రీచర్స్!" ఉడుక్కువి గొణుగు కున్నాడు.

పక్కుమని పట్టి పట్టి చూసింది.

"ఆ నవ్వు...ఆ నవ్వు...." గుండెల్లో

గిలకరిస్తోంది.

ఆ చూపులు అలుగుల్లా నాటుకుంటున్నాయి.

లైట్లారిపోయేయి. మధ్యలో తెగినకథ మళ్ళీ సాగుతోంది.

"ఆ కళ్ళూ ఆ నవ్వూ ఆ ...!" గుండె వుండి వుండి చెవుల్లో డబుక్ డుబుక్ మంటోంది. కుర్చీలో అటూ యిటూ ఒత్తిగిలేడు. ఏదో టపటపమని ఒళ్లో రాలేయి. కళవలబడి చూసేడు. పిప్పరమెంట్లు.

"తేనె చినుకులు" అనుకుని "మేడమ్ మీ స్వీట్సు జారిపడినట్టున్నాయి" లేచి అందించేడు.

"ఓ మీకే తీసుకోండి" మిణుగురులా చిరునవ్వు చీకట్లో మినుకు మినుకు మంది.

"నాకా!"

"ఆఁ మీకే ఏం? యిష్టంలేదా? తీసుకోండీ స్వీట్స్ టూది స్వీట్."

గులకరాళ్ల మధ్య కొండవాగులా మళ్లీ పకపకలు చెవిలో గలగలమన్నాయి.

"ఏం నవ్వూ!" తబ్బిబ్బై పోతున్నాడు. వీణలా మనసు తానాలే మీటుతోంది.

"పోసెత్తిన పాలకడలి? కాదు కాదు. అందులోపొంగెత్తినవుప్పెన కెరటం. కాదు. అదీ కాదు. అది చిలకరించిన నురుగులు ఉహుఁ ఆ నురుగుల మినుగురుల మీంచి జారిపడిన ముత్యం. కడిగి ముత్యం వెలుగులు ఆఁ ఆఁ అదే అదే ఆఁ ఊర్వశి పులకరింతలు ఆకలికి కనే కొలతల్లో ఒలికిన మమతల సందడులు" పరవశించి పోతున్నాడు.

"ఎక్కడ ఎక్కడ ఎక్కడో ఎక్కడో విన్నాను ఎక్కడ?" తలపులు చెలరేగుతున్నాయి. మనసులో యేమూలో మరుగుబడ్డ పొరల పొత్తిళ్ళలో అమాయకంగా కలలు గంటున్న కవితలు మేలుకుని రెక్కలు విప్పుతున్నాయి.

"సమాప్తం" లైట్లు చెప్పుతున్నాయి.

కల కరిగిపోయింది. భావనాల రెక్కలు ముడుచుకుపోయేయి.

అక్కడా అక్కడావున్న పదిమందీ జిడ్డుమొహాలేసుకుని యీసురోమంటూ వెళిపోతున్నారు.

"సన్‌ఫ్లవర్ సోఫియాలారెన్స్ పిక్చరు రేపు మేటనీ జగదాంబలో" పక్కనున్న పిల్ల భుజంమీద చెయ్యేసి "వస్తావు కదూ మరిచిపోకేం నీ కోసం వెయిట్ చేస్తుంటాను గేటుదగ్గర ఏం?" అంటూ ప్రొఫెసరు చెప్తుమాస్తూ, చెయ్యూపి పైట సర్దుకుంటూ స్ప్రింగుమీద వూగినట్టు జోళ్ళమీద చిన్న తూగుతూగి, వేగు వూపుకుంటూ వెళ్ళిపోయిందావిడ.

"ఎవర్ని ఎవర్ని రమ్మటోంది? నన్నా పక్కనున్న పిల్లనా?" అలంకార్‌లో ఆమ్లెట్ తింటూ ఆలోచిస్తున్నాడు ప్రొఫెసరు శ్రీకారావుఁడు.

కత్తితో కసిగా ముక్కలు ముక్కలు చేసి, ఫోర్కుతో గుచ్చి "ఆమ్లెట్! హామ్లెట్ అయామే హామ్లెట్. టూబీ ఆర్ నాట్ టూబీ దటీజ్ ది క్వశ్చన్" వేళ్ళ మధ్య తిప్పుతూ గొణుగుకుంటున్నాడు.

"ఆ అమ్మాయినే రమ్మందేమో? అయినా నావేపెందుకు చూసి చెయ్యూపిందీ వెళ్తే ఫూలైపోతానేమో?" తటపటాయిస్తున్నాడు.

"ఆఁ ఎందుకలా అనుకోవాలి? ఏమో షీమే బీ సిన్సియర్ యీజ్ షీ రియ్యల్లీ సిన్సియర్? డజ్ షీ రియ్యల్లీ మీనిట్? దటీజ్ ది ప్రోబ్లెమ్" తికమకపడుతున్నాడు.

"అరెరే పడిపడీ హామ్లెట్ అవస్థలో పడ్డానే ఆమ్లెట్ హామ్లెట్ ఓ వాటే పిటీ! బాగుంది బాగుంది షేక్స్పియర్‌కి ఆమ్లెట్టే యినిస్పిరేషనై వుండాలి. దీనికి ద మరో ధీసిస్సు మరో పి హెచ్చిడీ మరో పి హెచ్చిడీ కొట్టెయ్యాలి" రీసెర్చిలోపడి కూరుకుపోతున్నాడు.

"నాన్సెన్స్! అరెరే జపం వదిలి లొట్టల్లో పడిపోతున్నాం ఎందుకింత ఆలోచనా

"ఎందుకా? ఆ అమ్మాయినే రమ్మందనుకో ఐవిల్ బియే బిగ్ ఫూల్. ఏపీఁకావు వెళ్తావు. అయితే అయినమాట లేకపోతే పిక్చరు చూస్తావు. అంతే! సింపుల్" వెనకముందు లాలోచిస్తున్నాడు. తర్జన భర్జనలు చేసుకుంటున్నాడు. సముదాయించుకుంటున్నాడు.

"అంతేనా? అంతే బీబోల్డ్ ప్రొఫెసర్ బీబోల్డ్. బీయేమేన్" కాఫీ చప్పరిస్తూ నిబ్బరపడుతున్నాడు.

"అంతే! వాటీజ్‌దేర్? నథింగ్ నథింగ్ టూవర్రీ నథింగెటాల్." అని సణుగుకుంటూలేచి "నథింగెటాల్ నథింగ్‌నథింగ్ నథింగ్లైసే" చేతులు తిప్పుతూ పైకి అనేసేడు.

"ఎనీథింగ్‌సర్! వాటీజ్ రాంగ్‌సార్!" గాభరాపడుతూ సర్వర్ బిల్లు అందించేడు.

అందరూ అటువేపు తిరిగి అదోలా చూసేరు.

"కీప్‌చేంజి, కీప్‌చేంజి" అంటూ తెల్లబోయి చూసి ప్లేట్లోనోట్లు పడేసి మొహం చాటు చేసుకుని వెళ్ళిపోయాడు.

తెల్లారిందగ్గరనుండీ వాచీ చూసుకుంటున్నాడు మేటనీ టైమవటం లేదని. విసుగెత్తిపోయి మండుటెండలో బస్సుకోసం ముందుగానే కాపలా కాసేడు.

గాడ్పు కొడుతోంది. సిటీబస్సు దిగి జగదాంబా పోర్టికోలో తచ్చాడి చుట్టూ లైటుహౌస్‌లా తిరిగి చూసేడు.

"హాయ్ పప్పీ! వచ్చావే. రావనుకున్నాను" గొంతుక విని తిరిగిచూశాడు.

ఎవరో ఆంగ్లోయిండియను అమ్మాయిని పలకరించి భుజాలూపుతూ పోర్టికో వేపు చూసి కళ్ళతోనే నవ్వుతోంది.

వెన్నెల పింజల్ని వడికి నేసినట్టుందా చీర. బొద్దు భుజాల్నీ. ముద్దొచ్చే మెడనీ అందుకోలేనంటూ మల్లి రెక్కలా వుంది జాకెట్టు. బొత్తుజుత్తుని ప్లాస్టిక్ క్లిప్పుతో అదిమిపెట్టి మెడమీద బాల్‌లా మడిచింది. కాలిజోడూ, చేతిసంచీ, చెంపమీద అరచేయంత గులాబీ అన్నీ తెలుపే.

మంచులో మలచిన బొమ్మలా వుంది. విరిసిన గుర్షబ్‌గుత్తిలా వుంది.

"వచ్చింది వచ్చింది. షీయీజ్ సిన్సి

యర్'' నంబరవడి టిక్కెట్ల కోసం విస్తా రమా బుకింగుదగ్గర ... పెట్టబోయేడు.

''సీయూ సమ్ ప్లేస్'' అంటూ ఆంగ్లో యిండియను అమ్మాయి టాటా చెప్పి రిప్పన్ మాసుకొన్న ''టు టూ టికెట్స్ ప్లీజ్'' అంటూ వేగులో ... పదిరూపా యల నోటుకి ... స్తూ టిక్కెట్లు అందుకని ''కమాన్ డార్లింగ్'' అన్నట్లు ... కన్ను గిలిపి, ... పుచ్చట్టలాంటి ... తిక్కితిక్కిగి, చివర యెగిసిపడే కొంటెవ్వి చూస్తూ మీదకి వెళిపోయింది.

''ఎవరికోసం కొందా ... టిక్కె ట్లు? ఏ ... అమ్మాయి కోసమేమో. ఏకీ ఆఅమ్మాయి కనబడదే మీద వెయిట్ చేస్తోందేమో: తనకోసమేనా? టిక్కెట్టు కొనవా మానవా? లేకుండా ... ఆవిడ లోప లికి వెళిపోయిందేమో! జల్ల తినీయంకద'' ... పడి ఆలోచి చుకుంటూ, కీ ఇచ్చిన బొమ్మలా ... తెలియక వెన కాలే వెళ్ళేడు.

గేటుదగ్గర విలబడి యెదురుచూస్తోంది. హమయ్య అనుకున్నాడు. దగ్గరకు రాగానే టిక్కెట్లు అందించింది.

''ప్లీజ్ గెటిన్'' అంటూ తలుపులాగి పక్కకి తప్పుకొని టిక్కెట్లు చింపి లోప లికి పంపించేడు బోయి.

... పడ్డట్టు బిక్కుబిక్కు మంటూ చూస్తున్నాడు ప్రొఫెసరు. ఎర్ర ... చంద్రవిప్పు ల్లోంచి ... లోకంలో ... లు మోపినట్టు ... క్యూబికిల్ ... మరెవరూ లేరు. ... జరజ జారిపోయి ... పక్కని చోటు చేస్తూ ...

... వెళ్లనా లా తలాడి స్తోంది.

''మేక్ యువర్ సెల్ఫ్ కంఫర్టబుల్'' అంటూ కొంచెం ... తీసింది.

''అయామ్ ... అంటూ కూర్చుని జారబడ ...

''నో, యూ నాటాల్ ...'' పెదాల చివర బిగించి వంకరనవ్వు నవ్వుతోంది.

... టుకతో సాగి సాగి విప్పారిన చార దేసి కళ్లు యెగాదిగా చూస్తున్నాయి. అంద నాన్ని కదుతున్నాయి. తట్టుకోలేక పోతు న్నాడు.

... న్నిలుతో దిద్ది తీర్చిన కనుకొలకులూ, బిడుస్సగా మత్తుగా వంగి వాలే రెప్పలూ పోత ... సిన యెర్ర గాజులా పండుతున్న పెదాలు, పుల్లి పొరల్లాంటి చీర కుచ్చెళ్లూ, మాయాజాలం పురులు విప్పుతోంది. ఎయిర్ కండిషను చల్లదనంలో ప్రొఫెసరు గారి కళ్లు చలవలు గమ్మేయి.

ఆ హాల్లో యెక్కడో యెప్పుడో దాగున్న చదువులు తలాడించి వుయ్యాల లూగుతున్నాయి. తేనెల్లో వూరిన ఆలోచనలు

గోముగా చూసింది.

దీపాల వెలుగు మందగించింది. గంట మోగుతోంది. మరెవరూ రావడం లేదు. క్యూబికల్ తలుపు మూసేసి లాక్ చేస్తు న్నాడు బోయి.

మడతల మడతల పసుపు పచ్చ తెర మీద మీదకి ముడుచుకు పోతోంది. కురిసే తేనెల వానలా రవిశంకరు సితారు మీద స్వరాలు బొట బొట రాలి తీగలు సాగి రాగాలు తీస్తున్నాయి స్టీరియో ఫోనిక్ స్పీకరులోంచి మధ్య మధ్య అల్లారఖా తబలా హూం హూం ధుం ధుం అంటూ ముక్తాయింపులు గుమ్మరిస్తోంది.

''మరెవరూ రారు లెండి'' అంది.

''ఏం ...వస్తే యేం?'' అన్నాడు.



వుబికి వుబికి వురకలేస్తున్నాయి. అర్జునుణ్ణి చూసి నాగకన్య ఉలూచి తల పంకిస్తోంది.

''అంతనా యులూచి తలయూది'' కవ నాల చమత్కారాలు పడగ విప్పేయి.

''ఆఁ అఁ....పలవరిస్తున్నారే....ఏవిఁ టండో మీ పద్యాలా?'' అంది నవ్వుతూ.

''ఆఁ.... ఉహూ ....'' సిగ్గు పడి పోయేడు.

''అయ్యో మాటలు రావా?'' జాలిగా చూసింది.

''అబ్బే''

''అబ్బో....యింకేం మాటలొచ్చే'' పకపక నవ్వింది.

''నథింగ్ నథింగ్.''

''థింగేవిఁటండీ. దేరీజ్ సమ్‌థింగ్. యూ ఆర్ లయింగ్....దాస్తున్నారు....''

''ఏం లేదూ....పాపం జంకుతున్నా రనీ.''

''బలే వారే, నా కెందుకూ జంకూ?''

''ఆహాఁ అలాగేం'' గెడ్డం కింద చేయి పెట్టుకుని చూసింది.

''అవును కానీ....'' నాన్చేడు.

''ఊఁ ఏఁ వొచ్చిందండీ?''

''మరేం లేదూ ...టిక్కెట్లూ ....మీ రెందుకు కొన్నారూ?''

''మీరు కొనందేమరీ.''

''కొనవిచ్చేరా మరీ. అయినా నేనెందు కొస్తా ననుకున్నారూ?'' అన్నాడు.

''అనుకోందే.''

''మరైతే టిక్కెట్లెందుకు కొన్నారూ?''

''మీరొచ్చారనీ'' మొహంలో మొహం పెట్టి చూసింది.

పక్కుమని నవ్వుకున్నాడు.

"మీ పేరూ?" అన్నాడు నవ్వాపి.

"ఏం బాబూ పోలీసువారా?" అంది అనుమానంగా చూస్తూ.

"పోలీసు వాణ్ణా? నేనా అలా యెందు కనుకున్నారండీ?" వాపోయేడు.

"కూపీలు తీస్తుంటే మరేంవనుకో మంటారూ?"

"బాగుందండీ.... పేరడిగితే కూపీలు తియ్యడంవా?" నొచ్చుకున్నాడు.

"మరి పేరెందుకండీ! నవ్వేసింది.

"చెప్పకూడదా?"

"ఏం ఎందుకు చెప్పకూడదూ సరే అందరూ మనోరమంటారు" అంది.

"కొందరూ?"

"అంటే" అని ఆ పోయి కళ్లెత్తి చూపి ఆలోచిస్తూ "ఏవీ నరు" అంది.

"గడుసువారే మొత్తం ద."

"మరి బతకడంవెలా? మీతో వేగ గలంవా చెప్పండీ?" నవ్వుతోంది.

"మంచిపేరే మనోరమ."

"పేరేనా?" మీదకి వంగింది.

కళవళబడ్డాడు.

"ఏం చేస్తున్నారూ?" అన్నాడు సద్దు కుని.

"ఆడదేం చేస్తుందండీ?"

"ఓహో" అని బో పడినట్టు చూపి "సో యూ ఆర్ ఆల్రెడీ మేరీడ్?" అని వూరుకున్నాడు.

"ఎస్ టు మేన్. మడికి."

తెల్లబోయి చూసేడు.

"ఏం? యింకా కన్నెపిల్ల నను కున్నారా?"

"నోనో మీ ఆయనేం చేస్తూన్నారూ?" అన్నాడు.

"అదిగో మళ్లీ కూపీ ం ఎందుకండీ?"

"ఉత్తనే."

"మా ఆయనా?" నవ్వుతోంది.

"ఏం. ఏం చెయ్యడ లేదా?"

"ఒకప్పుడూ లెక్చరరు."

"లెక్చరరా!" అని అయినవాళ్లలా ఆప్యాయంగా చూసి "ఓహో చెప్పరేం యిప్పుడూ?" అన్నాడు ఆతృతగా.

"ఏం చెప్పమంటారండీ? ఒక పనా వాలకా? సవాలక్ష పెత్తనాలూ బిజి నెసూ రాజకీయాలూ వేదికలూ వుపన్యా సాలు కోర్టులూ పార్టీలూ ఎలక్షన్లూ కలక్షన్లూ ఒకటేవిటి అన్నీ అందరూ మా ఆయనే."

"ఏవరండీ చాలా పెద్దవా రన్నమాట యీ వూరే?"

"యీ వూరే అయితే - మేటనీ కెలా వస్తాం అండి" చిలిపిగా చూపింది.

"మరి?"

"రాజమండ్రీ."

"మరిక్క డెందుకున్నారూ?"

"ఆయనకి ఒకపనా చెప్పండీ అవు టరు హార్బరు కాంట్రాక్టుకోసం యిక్కడి కొస్తూ నన్నూ లాక్కొచ్చేరు. పనిమీద ఆయన అలా వెళ్ళిపోయేరు తోచక యిలా మేటనీకి" నవ్వేసింది.

"మకాంవెక్కడ?"

"ఏం వస్తారా?" అని మొహంలోకి చూసి "రూం నెంబరు టెన్. హోటలు జాకీ."

"రమ్మంటారా?" అన్నాడు.

"ష్యూర్ ష్యూర్. యూ ఆర్ మోస్ట్ వెల్కం అండి" రెండు చేతులూ పట్టుకుంది.

"వస్తాను. తప్పకుండా వస్తాను. మరి ముందు యీ సంగతి చెప్పండి."

"మళ్లీ ఏవిటండీ బాబూ?"

"మీరెందుకు కొన్నారు టిక్కట్లు?"

"ఓ అదా.... కంపెనీ కోసం" అంది ము సరిగా.

"కంపెనీకా? మరి మీ ఆయనో?"

"వుంటే ఈ మేటనీకెందుకొస్తానూ?"

"యిదేనా కంపెనీ అంటే" అన్నాడు.

"అహం. యిదే" అంటూ దగ్గరగా జరిగి నవ్వుతూ పైట మూసుకుని చలిలో గువ్వలా ముడుచుకు కూర్చుంది.

తెరమీద కథ జరిగిపోతోంది మధ్య మధ్య చూస్తున్నారు.

పిల్లాడితే యుద్ధానికి వెళిపోతాడని ఎరి గుండి కూడా మనసిచ్చి పెళ్లాడిందా పిల్ల సోఫియాలారెన్. జలపాతంలా దుడుకు దనం దూకుతోంది. సెలయేరులా పకపక లాడుతోంది తుళ్ళుతోంది తుల్లోంది పర వళ్ళు తొక్కుతోంది.

"వండర్ఫుల్ .... " తన్మయంలో వున్నాడు.

"అంత బాగుందా!" చెయ్యి నలిపింది.

"ఏవిటి?"

"కథ" అంది గడుసుగా.

"ఓ....కథా" అన్నాడు.

"పోనీ సోఫియా?" నవ్వుతోంది.

మల్లెపొదమీంచి మళ్ళిన చల్లగాలి విసు రులా ఆ నవ్వు గిలిగింతలు పెట్టింది. కళ్లు మైకం గమ్మేయి. మతిపోయి ఆవిడ కళ్ల ల్లోకి చూసేడు. తుంటరిచూపులు కవ్విస్తు న్నాయి.

"ఓ....మై డార్లింగ్....మై డార్లింగ్ సన్ ఫ్లవర్...." నవ్వుతూ అరచేతులతో చెంపల్ని ఒత్తింది.

"మంచివారే....నేనంటే....పొద్దుతిరు గుడు పువ్వునా?" అన్నాడు చిన్నబోతూ.

"యిదిగో .... యీపొద్దు" అని తన మొహం దగ్గరకు లాక్కుని, కళ్ళల్లోకి చూసి "యీపొద్దు తిరుగుడు పువ్వు....నా చెంపమీద కొలువుండరాదూ....నా జడలో వుండిపోండి పచ్చగా యెప్పుడూ వాడి పోరు....తుంపి తురుముకుంటాను."

మెడమీద వాలిపోయి మురిసిపోతు న్నాడు. పక్కకి తిరిగి మీదకి వంగి పెదా లందుకో బోయేడు.

"ఉష్!" అంటూ గేటువేపు చక్రాల్లా కళ్ళుతిప్పి "బాగుంది బాగుంది చొరవ.... ఎక్కడపడితే అక్కడేనా?" మందలించి మొహాన్ని పక్కకి ఒత్తిగిలించింది.

తుప్పకూలిపోయేడు.

"మీ ఆయన రాలేదేం?" ఏదో అనాల నన్నాడు.

"తీరికుండొద్దూ? .... మీ ఆవిడ రాలే దేమి?" అంది.

"నాకో ఆవిడుందనీ మీకేం తెలుసు?"

"యిన్నాళ్ళూ ఇలా ఒంటి పిల్లిలా వుండిపోయే రనుకోమంటారా?" నెరు

స్తున్న చెంపల వేపు చూస్తోంది.

"పుట్టింట్లో వుంది" మా ల్ని తప్పించుకోబోయేడు.

"ఆయన అరుకు వెళ్ళేరు" పకపక నవ్వింది.

"ఎప్పుడొస్తారూ?"

"ఏం. కలవాలా?"

"రమ్మంటారా?"

"మీ ఇష్టం. ఎందుకూ" అంది కళ్లు పెద్దవి చేసి.

"కంపెనీకి" అనేసేడు

గతుక్కు పడింది.

"ఆయన కంపెనీవా! రుమాలుతో. మూతి కప్పుకుని ముసి ముసి నవ్వులు నవ్వింది.

"అహఁహఁ" కంగారు పడ్డాడు.

"మూడు గంటలకుం రు. రండి రండి" రెచ్చగొడుతోంది

"ఆ తరవాత."

"మళ్ళీ యేదో పని."

"ఆయన్నెరగను. వని కలవమంటారూ?" అన్నాడు సీ ళ్ళ నవుల్తూ.

"నన్నెరుగుదురా?" గ్గలో నాలుక పొడుచుకొస్తోంది.

"సారీ. తొందర బడ్డా ."

"పొరబడ్డారు."

"ఎందుకో?" ఉడుక్కు న్నాడు.

"ఛోయిస్ .. ఎంపకం ."

"నా ఛోయిస్ కేంవండీ" అని ఆవిడ వేపు పైకూడి పోయి చూస్తూ "అందీ అందని చక్కదనాలూ సొ సులూ, ఒడిసి పట్టి మీకిచ్చుకున్నాడూ యెంపుకేం?" అన్నాడు.

"ఇంతకీ ఇష్టి కమ్మ చెబుతున్నారు. మీరెవరో చెప్పేరు కారు" అంది కైపు దించాలని.

"మీరడగండే."

"ఎందుకూ? ఆకసిక్కు నేదు చెండే."

"ఎరుగుదురా?"

"పోల్చుకో గలను."

"చెప్పుకోండి చూద్దాం" అన్నాడు.

"కవులో....కవితాభా ంచే గురువర్యులో" తూచి తూచి అ న్నాడు.

పాకే తిన్నాడు.

" కెలా తెలుసూ?"

" వాలకంవే చాలు. ఆ పుస్తకాల పలుకు డులూ, ఆ కలవరింతలూ. ఆ దొం చూపులూ వేరే చెప్పాలా మేష్టా రూ?" రుమాలడ్డం పెట్టుకుని నవ్వింది.

" వి బడిపంతుళ్ళ లక్షణాలంటారా?" కోపం చూసేడు.

" ద్ద బడి పంతుళ్ళ వాలకాలు."

" ద్ద బడిపంతుళ్ళా! ఏం? ఎందుకలా అను న్నారూ!"

" పం. అ చిన్న వాళ్ళకి యీ షో యీ దర్జా. యీ ధీమా ఎలా వస్తా చెప్పండి మేష్టారూ?" అని నవ్వే "మేష్టారూ, కవనాలు బాగా

టుమారో. రూం నెంబరు టెన్. దయ చేయండి" ఇంతంత కళ్లు చేసి చూపింది మూతి బిగించి

"అహఁ నేరాను."

"ఏం పాపం!" పెదాల చివర బిగిసి లొత్త పడుతోంది.

"బెటర్ టేస్టండీ మేడం" జాలిగా చూసేడు.

"ఏవిటీ....మా ఆయనే...." విరగి బడి నవ్వింది.

చిత్తయిపోయి చిన్నబుచ్చుకున్నాడు.

"అబ్బ! అంతలోనే అలకా? మీతో వచ్చిన చిక్కేయిది. ఓ..కమాన్. యువర్ టేస్ట్సార్ ఫైనల్ మేష్టారూ" నవ్వావుకుంటూ ఆప్యాయంగా గెడ్డం పట్టుకుని తన వేపు తిప్పుకుంది.



వం ట్టినట్టున్నాయే" కొం టె చూపు చూసి ంది.

" టి పంతుళ్ళే. అని నా వృత్తి మ కారంగా చూసేడు.

" త్తా! యిదేనా?" అంది చటుక్కున.

" ంతే, మీ వుద్దేశం?" గౌరవం. దెబ్బ న చూసేడు.

" ంతేనా....కంపెనీ లెంపకోడం" నవ్వు టగానే కొరడా చెళ్లుమనిపించింది.

" వునవును. మీ ఆయన కంపెనీ" తెలివి దెబ్బ తీయాలనుకున్నాడు.

" వ్వ! మా ఆయనా! మా ఆయనా? అం అంతందంగా వుంటారా మేష్టారూ? సొం లారెంత అంత అం....అం" రింతలు కొడుతూ "అబ్బ ఏం రో మేష్టారూ. మంచిటేస్టే. త్రీ పీయమ్

"ఇప్పటికేనా ఒప్పుకున్నారు. అంతే చాలు" గునిసేడు.

"తప్పుతుందా మేష్టారూ. మీతో చాల గలంవా చెప్పండి. ఎన్నెన్నో చదువులు నేర్చినవారూ. ఇదిగో యీ స్వీటు తీసుకోండి చల్లబడుతారు" రేపరు విప్పి అందించింది.

"స్వీట్స్ టూదీ స్వీట్" అంటూ అందుకున్నాడు.

"పాతాలప్పచెప్పకండి మరీ."

"మీరు చెప్పిన పాతంవే."

"ఓ అదా. ఇంకా జ్ఞాపకం వుందన్న మాట" అంది చిన్నగా నవ్వి.

"అంత సులభంవా మరిచి పోడం? పోనీ లెండి. స్వీట్స్ బై దీ స్వీటా?" అంటూ నోట్లో పడేసుకుని చప్పరించేడు.

"ఎమయ్ సో స్వీట్? అంత లావున్నానా!" అంది పెదవి కొరుకుతూ.

"బై ఆల్ మీన్స్."

"ఐ సీ" అని నవ్వి "మీ కెలా తెలుసూ?" అంది.

"చూస్తున్నాగా."

"చూపులు రుచులుకూడా మూస్తాయా?"

"ఏం. ఎందుకు చూడకూడదూ? మీ కళ్లు నవ్వ గలిగినపుడు నా చూపులు రుచులే చూడలేవా? అన్ని రుచులూ. ఆ రుచులూ" అంటూ ముందుకి వంగేడు.

"ఏ రుచులూ" దూరం జరిగింది.

"ఇవిగో...యివి" పెదవానబోయేడు.

ఇంటర్ మిషన్, లైట్లు వెలిగేయి.

పైకి వెళ్ళి పాప్‌కార్న్, కూల్ డ్రింక్సూ పట్టుకొచ్చేడు. అందనించి సిగరెట్టు పొగ సుడులు తిరిగి లేచి మొహం మీద కొచ్చి కరుడు గడుతోంది.

"అబ్బ! వీళ్ళ మొహాలు మండా. పైకి పోయి కాల్చుకో రాదూ" చిరుత్తో విసుగ్గా విసురుకుంది.

"మీకు విసుగు తెప్పించాలనీ" జేబులోంచి సిగరెట్టు పెట్టి తియ్యబోయి ఆగిపోయేడు.

"నేను విసుక్కుంటే వాళ్ళకేం వాస్తోందీ?" మొహం చిట్లించి చూసింది.

"కోపంలో మీరూ.... మరీ మరీ.... అందంగా...."

"సినీమా డైలాగులు కూడా పాతాలు చెబుతారా? ప్లీజ్ బాబ్బాబు ...." తల పట్టుకుంది.

"నిజం, నా మాట నమ్మండి మీరూ.,"

లైట్లారిపోయేయి. కథ జరుగుతోంది.

పరాయి దేశంలో వుండిపోయి, మరో సంసారం చేస్తున్న మొగుణ్ణి చూసీ చూడగానే వడగొట్టినట్టు వాడి వెలవెల బోయిందా యిల్లాలు. చూస్తుండగానే కళ్ళ కింద ముడతలు పడిపోయేయి. తుంటరి తుప్ప జుత్తు మొద్దుబారి పోయింది. దుఃఖం పొగులా, ఆడదైనా శోకంలా కుమిలి పోతోంది కథలో ఆ యిల్లాలు, సోఫియా లారెన్.

"ఎంత మంచి ఏక్ట్రిసం" కళ్ళొత్తుకున్నాడు.

"ఎవరూ?" అందావిడ.

"సోఫియా."

"బతుకు మేష్టారూ బతుకు. అన్నీ అదే నేర్పుతుంది. బతుకులో అవమానాలే మళ్ళీ మళ్ళీ అనుభవిస్తుంటాం. అది నటనంటారు మీరు. ఏవింటో మీ చదువులూ మీరూను నన్ను నమ్ముకున్న వాడే నట్టేట్లో ముంచేస్తే" ఉస్సురుమంది. అగ్గి నాలుకల్లా మెలికలు తిరిగి పోతున్నా యీవిడ పెదాలు.

ప్రొఫెసరు గుండెల్లో యేదో కెలికినట్టయింది.

"ఏవండీ మిమ్మల్నే. సెలవ లివ్వగానే వచ్చేస్తారు గదూ. మీ కోసం వెయ్యి కళ్ళతో చూస్తుంటాను. ఎందుకో నాకో మారెందుకో భయంగా వుందండీ. వచ్చేస్తారు గదూ" రైలు కదుల్తొంటే కళ్లొత్తుకుంటున్న యిల్లాలు కళ్ళల్లో తిరిగింది.

మనసు కలుక్కుమంది. కళ్ళు చమ్మగిలేయి. అదోలా అయిపోయి విలవిలలాడిపోయేడు.

మనిషి పాడయి పోతోందని పోల్చుకుందావిడ.

"ఏ మైడార్లింగ్ సన్ ఫ్లవర్" అరచేతులతో చెంపలు రాపి అతని మొహాన్ని తన వేపు తిప్పేసుకుంది.

"పొద్దుతిరుగుడు పువ్వునా:" మైకంలో పెళ్ళాం మొహం మరిచి పోయేడు.

"ఆరా. ఇలా తిరిగిపోయేరు మరి" అంది.

"మీరు తిప్పేసు కున్నారూ."

"నవ్వుని పొద్దు తిప్పుకుంటుంది" నవ్వుతుంది.

"సినీమా చూడరా" అన్నాడు మరో మాట తట్టక.

"ఎందుకా రావడం?"

"మరెందుకూ?"

"ఎందుకూ" మెడ మీంచి చెయ్యి జారి సోఫా మీద జారబడింది.

"అంత బాగున్నానా?"

"ఎవరన్నారూ?" నవ్వాపుకుంది.

"అదిగో.మళ్ళీ మొగ్గలేయిస్తున్నారు," మొహం ముడచు కున్నాడు.

"ఏకేవండీ ఎవరు వాళ్ళూ ఆఁఆఁ వసంతుడా జయంతుడా మీరే చెప్పాలి పేర్లు. అంతంత బాగున్నారు" నవ్వుతోంది.

"మను చరిత్ర చదివేరా?"

"నేనా! ఏదో మీవల్లా మీవల్లా వినికిడి. వరూధున్ని చూసేరా?" ఎదురడిగింది.

"చూడకేం?"

"ఎక్కడండోయ్!"

"యిదిగో! యిక్కడే"

"అహాఁ అలాగేం గడుసువారే వేషాలేస్తారన్నమాట" కోరగా చూసింది.

"నాకేంకర్మ?"

"అయితే అసలు ప్రవరులన్నమాట మరయితే దూరందూరం" జరిగిపోయింది.

"పెంకివారే ఏం చదువుకున్నారూ? అడగడం మరిచిపోయేనూ" నాన్చేడు.

"ఆఁ....ఏం చదువులో అవే యింత వరకూ"

ఆట అయిపోయింది, అందరూ వెళిపోతున్నారు.

"లేచిపోదావా?" చిలిపిగా నవ్వింది.

"ఎక్కడికీ?" వెర్రి చూపులు చూసేడు.

"మీయిష్టం"

"మరి మీ ఆయనో!"

"మరిచిపోయానండోయ్ అవునవును. రూంనెంబర్ టెన్, శ్రీపీయం టుమారో ఓకే" నవ్వుతోంది.

"మైసేస్ట్సార్ ఫైనల్" చెయ్యిపట్టుకున్నాడు.

పైనించి క్యూబికిలు తలుపు తెరుస్తున్నాడు బోయి.

"ఉష్!" అని చరకీమని తలుపువేపు కళ్లుతిప్పి చెయ్యి విడిలించుకుని "అహాఁ లెటజ్‌సీ చూస్తానుగా" అని మెల్లిగా అని "టుమారో ఫైవ్‌పీయం ఫైవ్‌షార్ప్ అయిదంటే అయిదే హోటలు దగ్గర బీచిలో వుండండి. వస్తాను"అని కలిపి దిగిపోయి పోర్టికోదాటి చెయ్యూపి వెళిపోయింది.

కొండమాటున మణిగిపోతోంది పొద్దు. కళకళలాడి పచ్చలు పరచిన సముద్రం ఒక్కమారు నీలాలుగమ్మి, అలిగిన మగువలా మొహం మాడ్చేసుకొంది. హోటలు వేపు చూసిచూసి ఇంక రాదనుకుని విసుగ్గా

వాచీ మాసుకుంటూ వెనక్కి ‹ రగబోయేడు వెళిపోదాంవని.

దబ్బుమంది కెరటం.

''హలో'' తుళ్లిపడి చూసి వాచీ చూసుకొన్నాడు.

''ఫైవ్‌షార్ప్'' వాచీ చూసుకొంది.

''అయిదూ అయిదయిం'' అన్నాడు కోపంగా వాచీ మాసుకొంటూ.

''ఉబలాటం. మీ వాచీకన్నా మీలాంటిదే'' వాచీ చూపించింది.

''మీ ఆయనో?'' ‹ నుమానంగా చూశాడు.

''మీకోసం ఎదురు చూస్తున్నారు. రండి.''

''ఎందుకూ?''

''కంపెనీకోసం'' పకాలున నవ్వింది.

''ఉహుం యిక్కడే ఉందాం'' రంగుమారిన సముద్రంలా మొహం పెట్టేడు.

''అందుకేనా వచ్చేరూ'' తియ్యగా కవ్వించింది ''యువర్ ఛేస్టార్ ఫైనల్ రండిరండి మరీ బిగురు స్తున్నారు'' అంటూ చెయ్యి పట్టుకొంది.

పడుచుకెరటాలు పొం ‹ పొరలు తున్నాయి.

మువ్వయిమెట్లు చెంగుచెంగున యెగిరి దాటిపోయి పై మెట్టుమీద నిల్చుంది. దిగువ మెట్టుమీద నిలబడి చూస్తున్నాడు ప్రొఫెసరు.

కోటగోడలా వుంది ప్రహ . బురుజుల్లా వున్నాయి సిమెంటు దిన్నెలు. వాటిమీద పూలకుండీలు పచ్చని కాంతి సైన్యంలా పహరాకాస్తున్నాయి. నడుంమీద రెండు చేతులూ వేసుకొని ‹ నాగా నలువేపులూ చూస్తూ మహారాణిలా నిల్చుంది.

''ఓ మేడం మేడం.''

తెగిరాలి దొర్లిపోయే గట్టి ముత్యాలా, తుంపిన పూలరెక్కల్లా, పడ ‹ హొంగులు దాచుకోలేక, తుప్పుతూ తుళ్ళు ‹ కిలకిలమంటూ అమ్మాయిలు ఆవిడచుట్టూ.

బెల్‌బోటమ్ షరాయిలూ, డాడ్జి హెయిర్లు, స్లీవ్‌లెస్ జాకెట్లు, నాగురేకుల నెల్కు-చీరలూ. స్కర్టులూ- ర గురంగుల స్వెటర్లూ-తొడలదిగువ దిలిపో ‹ గౌనులూ రెపరెపలూ- కిలకిలలూ గుసగుసలాడి వాలే పిట్టకొమ్మల సందడులు.

చింతకుల్లాంటి, చంద్రకాంతల్లాంటి, కలువరేకుల్లాంటి, చిరుమీనుల్లాంటి చీపి కళ్లు, వాలుకళ్ళు, సోగకళ్ళు, చిలిపికళ్ళు, విలాసాలు, వయారాలు,

ఇంగ్లీషు, హిందీ, బెంగాలీ, అస్సామీ తెలుగు, మళయాళం.

''మేడంమేడం'' గ్లాసులో తిరిగే అయిసుముక్కల్లా గలగలలు, పకపకలు.

''అలాగునే ఉండిపోయారేం? రండి మేష్టారు పైకి ఎక్కిరండి. ఏం అలా చూస్తున్నారు? యువర్ ఛేస్టాన్ ఫైనల్ ఎంచుకోండి'' కొండెక్కి చూస్తోంది కొంటెగా పిలుస్తోంది.

''వాట్! వాట్! మీరు....మీరూ!''




ఆవేశంలో మాటలు రావడంలేదు.

తెల్లబోయి చూస్తున్నారు.

''నేను మేడంని మాష్టారూ. ఇది నా కంపెనీ'' నవ్వుతోంది.

''నో....వాకే ప్రొఫె. ఎంత మోసం?'' పటపటకొరికే న్నాడు.

''మోసమంటారా? యూ మీన్ లవ్లీ ప్రొఫె ఎంత మాయలమారి.మీ చదువులు మప్పులేవా మాష్టారూ'' విరగబడి నవ్వుతోంది.

''షటప్. యూడర్టీబిచ్!''

''డార్లింగ్ సన్‌ఫ్లవర్! ఎంత కోపం! కోపంలో మీరూ'' వెక్కిరింతగా చూసి,

''అమ్మబాబోయ్'' అని గుండెలదుముకొంటూ 'అయ్యోఅయ్యో అలా అయిపోతున్నారేం మాష్టారూ! వస్తున్నా వుండండుండండి'' అని కిందకి దిగబోతున్నట్టు ముందుకి వంగి మునిపంటితో పెదవి నొక్కిపెట్టి. మరీ నవ్వుతోంది.

గాలికిరేగే పూలగుత్తిలో రెమ్మల్లా చుట్టూ చేరిన అమ్మాయిలు వెనక్కి వాలిపోయి నవ్వుతున్నారు.

''షేమ్‌లెస్ క్రీచర్స్.'' చిందులు తొక్కుతున్నాడు.

పుప్పొడితో కొనదేరిన కేసరంలా అమ్మాయిలమధ్య నిలబడి మురమర చూసింది.

''అబ్బ! చూసేర్రా సెంటుమడ్డి. హాహాహా ఏం వాసనా ఏం ఘుమఘుమా'' అమ్మాయిల వేళ్ళు కిలికించింది.

''డర్టీబిచెస్ డ....ర్టీ....బి....నవ్వెందుకూ సిగ్గులేని మొహాలకి నవ్వేసింగారం సిగ్గులేక నవ్వకూడాను'' కందిపోయి వూగిపోతున్నాడు.

''సిగ్గా! వాట్! అబ్బో మడ్డికూడా సిగ్గంటోందే. అవునవును సెంటుమడ్డి కదూ'' నవ్వినవ్వి ఆగిపోయి ''డర్టీ.... హానరబుల్ డర్టీ!'' అని సణిగి కసిగా పళ్ల పటపట కొరికి కొరకొర చూపింది.

నడుంమీద చేతులేసుకుని.కత్తులువిసిరే సర్కసు పిల్లలా అగ్గినవ్వులు రివ్వుతోంది.

''ఎంతపొగరూ....ఆ నవ్వు....అబ్బ! ఆ నవ్వు'' ప్రొఫెసరు గుండె కరాలుమంది.

కడుపు తరుక్కుపోయిన సముద్రం యెక్కడో సుడులు తిరుగుతోంది. కెరలి కెరలి దబ్బునవిరిగిపడి విషం కక్కుతోంది. సెగలు చిమ్ముతోంది.

''స్కాండ్రల్స్! మీసరసానికి మరోడి పెళ్ళావే కావాలేం?''

''హుం'' చివుక్కున తిరిగిపోయేడు. ఉలూచి ఋసకొట్టింది. ★★★